# మోడల్ పేపర్

## సర్వ శిక్షా అభియాన్ – ఆంధ్రప్రదేశ్

## సంగ్రహణాత్మక మదింపు – I (2014-2015)

## 7వ తరగతి – తెలుగు

విద్యార్థిపేరు : ........................................................................ సమయం : 2.30 గం.

రోలు నెం. : ........................................................................... మార్కులు : 100

| విద్యా ప్రమాణాలు | వినడం ఆలోచించి మాట్లాడడం | ధారాళంగా చదవడం అర్థం చేసుకోవడం | స్వీయరచన | సృజనాత్మకత | పద జాలం | ప్రశంస | భాషాం శాలు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | మౌఖికం | I<br>అ,ఆ,ఇ | II<br>అ,ఆ | III<br>1,2,3 | IV- ఎ<br>అ,ఇ,ఈ,ఉ | మౌఖికం | IV- బి<br>అ,ఆ,ఇ,ఈ,ఉ | |
| కేటాయించిన మార్కులు | 05 | 20 | 30 | 20 | 10 | | | |
| పొందిన మార్కులు | | | | | | | | |
| గ్రేడు | | | | | | | | |

### మౌఖిక పరీక్ష – (10 మార్కులు)

**సూచన : మౌఖిక పరీక్ష 10 మార్కులకు నిర్వహించాలి. వీటిలో "వినడం –మాట్లాడడం" సామర్థ్యాన్ని 05 మార్కులకు, 'ప్రశంస' సామర్థ్యాన్ని '05' మార్కులకు పరీక్ష నిర్వహించి, మార్కులు సమోదు చేయాలి.**

### రాత పరీక్ష – 90 మార్కులు

**1. ధారాళంగా చదవడం – అర్థం చేసుకోవడం. 20 మార్కులు**

**(అ) కింది పేరాను చదవండి. ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 5 × 1 = 5**

ధర్మక్షేత్రమైన కురుక్షేత్రంలో అతిరథులూ, మహారథులూ ఎందరో కన్నుమూశారు. కురుపక్షంలో అశ్వత్థామ, కృతవర్మ, కృపాచార్యులు మిగిలారు. ఇటు పాండవులు ఐదుగురూ కృష్ణుడూ, సాత్యకీ మిగిలారు. జరిగిన సంగ్రామంలో ఆప్తులూ, ఆత్మీయులూ అందరూ మరణించారనే బాధ ధర్మరాజు మనస్సును వికలం చేస్తూనే ఉంది. ఈ మహా పాపానికి ప్రాయశ్చిత్తం చేసుకోవాలని భావించాడు. అందుకు విద్వాంసుల సలహా మేరకు అశ్వమేధయాగం ఆరంభించాడు. ఈ యాగానికి వివిధ ప్రాంతాలనుంచి లక్షలాది ప్రజలు వస్తున్నారు. చూడవచ్చిన వారందరికీ వస్త్ర ధానంతో పాటు నిర్విరామంగా అన్నదానం గూడా జరిపించాడు. అలా సర్వజన సంతృప్తి కలిగించిన అశ్వమేధా యాగాన్ని చూసి, దేవతలు పూలవాన కురిపించి, ధర్మరాజును అభినందించాడు.

1. కురుక్షేత్ర యుద్ధం ఎవరెవరి మధ్య జరిగింది?

జ. ........................................................................................................

2. కురు క్షేత్రాన్ని ధర్మ క్షేత్రమని ఎందుకు అంటారు?

జ. ..............................................................................................................................

3. ధర్మరాజు అశ్వమేధ యాగాన్ని ఎందుకు జరిపించాడు?

జ. ..............................................................................................................................

4. 'అన్నదానంతో పాటు' ఇంకా ఏ ఏ దానాలు చేయవచ్చు?

జ. ..............................................................................................................................

5. ధర్మరాజును దేవతలు ఎందుకు అభినందించారు?

జ. ..............................................................................................................................

(ఆ) **కింది పద్యం చదవండి. బహుళైచ్ఛిక ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **5 × 2 = 10**

తలయెత్తెన్ గద, నీదు చాతురి యజం తాగహ్వర శ్రేణి గే
వల పాషాణములందు; జీవకళ నిల్పంజాలు నీ నుత్తెలో
మొలుచున్మానవ విగ్రహంబులు; మహాపుణ్యుండవయ్యా! హారి
త్తులు, నీ బొమ్మల చెంత ముగ్ధగతినందున్; శిల్పికంఠీరవా!

1. శిల్పి నైపుణ్యం ఏ గుహలలో తలెత్తగలదు? ( )

(అ) బెలుంగుహలు (ఆ) అంజత గుహలు (ఇ) అజయ్ గుహలు

2. శిల్ప నుత్తి వీటిలో "జీవకళను" నింపగలదు. ( )

(అ) పాషాణములలో (ఆ) జలముపైన (ఇ) వృక్షశాఖపైన

3. పై పద్యంలో "కంఠీరవము" అనే పదానికి అర్థం ( )

(అ) బండరాయి (ఆ) ఏనుగు (ఇ) సింహము

4. పై పద్యంలో మానవ విగ్రహాలు పుడుతాయి. నీవు పుణ్యమూర్తివి. ఈ అర్థాన్ని తెలిపే పద్యపాదం ఏది? ( )

(అ) 3వ పాదము (ఆ) 2వ పాదము (ఇ) 4వ పాదము

5. ఈ పద్యం ఏ పాఠంలోనిది? కవి ఎవరు? ( )

(అ) శ్రీలు పొంగిన జీవగడ్డ – రాయప్రోలు

(ఆ) శిల్పి – గుర్రం జాషువ (ఇ) మేలిమి ముత్యాలు – శేషప్ప కవి

(ఇ) **కింది పేరాను చదివి, ఏవైనా ఐదు ప్రశ్నలు తయారు చేయండి.** **5 × 1 = 5**

మన రాష్ట్రంలో ప్రవహించే నదులలో గోదావరి, కృష్ణ, తుంగభద్రా నదులు ముఖ్యమైనవి. కృష్ణానది తీరంలో శ్రీశైలం, విజయవాడ వంటి పుణ్యక్షేత్రాలు. నాగార్జునసాగర్, అమరావతి వంటి చారిత్రక ప్రదేశాలున్నాయి. ఇది హంసల దీవి వద్ద బంగాళాఖాతంలో కలుస్తుంది. గోదావరి నది తీరంలో బాసర, భద్రాచలం వంటి పుణ్యక్షేత్రాలు, రాజమండ్రి వంటి చారిత్రక

ప్రదేశాలున్నాయి. కృష్ణా నదికి తుంగభద్ర, మూసి అనే ఉపనదులు ఉన్నాయి. గోదావరీ నదికి మంజీర, ప్రాణహిత, శబరి మొదలైన ఉపనదులు ఉన్నాయి.

ప్రశ్న 1 : ..........................................................................................................

ప్రశ్న 2 : ..........................................................................................................

ప్రశ్న 3 : ..........................................................................................................

ప్రశ్న 4 : ..........................................................................................................

ప్రశ్న 5 : ..........................................................................................................

**స్వీయ రచన** **30 మార్కులు**

(అ) **కింది వ్యాసరూప ప్రశ్నలలో ఏవైనా <u>రెండింటికి</u> సమాధానాలు రాయండి.** **2 × 10 = 20**

1. నక్షత్రకుడు చేసిన దానం గురించి సొంతమాటల్లో రాయండి.
2. మీ ప్రాంతంలో ఉన్నా లేదా మీరు చూసిన అందమైన ప్రదేశాన్ని గురించి వర్ణిస్తూ రాయండి.
3. "వినోబా" గురించి పది వాక్యాలు రాయండి.

1.జ. ..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

2.జ. ..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

(ఆ) **కింది లఘు ప్రశ్నలలో ఏవైనా <u>ఐదింటికి</u> సమాధానం రాయండి.** **5 × 2 = 10**

1. భారతదేశాన్ని పుణ్యభూమి అని ఎందుకన్నారు?

జ. ..........................................................................................................

..........................................................................................................

2. మహాత్ముల సహజగుణాలు ఏవి?

జ. ..........................................................................................................

..........................................................................................................

3. మునిగిన దేహం పూర్తిగా బంగారంగా మారాలంటే ఏం జరగాలి?

జ. ..........................................................................................................

..........................................................................................................

4. "వినోబాగారు" రైలుయాత్ర, బస్సుయాత్ర మొదలైన వాటిని కాకుండా, పాదయాత్రనే ఎందుకు ఎంచుకున్నాడు?

జ. ..........................................................................................................

..........................................................................................................

5. "శాస్త్రదృష్టి" మానవుడికి అవసరమని మీరెలా చెప్పగలరు?

జ. ..........................................................................................................

..........................................................................................................

6. నెహ్రూగారు తన ఉత్తరంలో ఇష్టమైన వాటిని గురించి చెప్పారు కదా! మీకు ఏఏ అంశాలు అంటే ఇష్టమో రాయండి.

జ. ..........................................................................................................

..........................................................................................................

**సృజనాత్మకత** **20 మార్కులు**

(అ) **కింది ప్రశ్నలలో ఏవైనా రెండింటికి సమాధానం రాయండి.** **2 × 1 = 20**

1. "శ్రీలు పొంగిన జీవగడ్డ" గేయం ఆధారంగా భారతదేశము గొప్పతనాన్ని వివరిస్తూ నీ మిత్రునికి లేఖ రాయండి.
2. "మేలిమి ముత్యాలు" పాఠంలోని పద్యాలు ఆధారంగా నినాదాలు లేదా సూక్తులను రాయండి.
3. 'శిల్పి' పాఠం ఆధారంగా శిల్పి 'ఆత్మకథ'ను రాయండి.

1.జ. ..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

2.జ. ..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

(ఎ) పదజాలం **10 మార్కులు**

(అ) **కింది పదాలకు <u>అర్థాలు</u> రాసి, సొంత వాక్యాలు రాయండి.** **2 × 1 = 2**

1. నిర్విరామం = ......................., ...................................

2. మార్గం = ....................... , .................................

(ఆ) **కింది వాక్యాలలో గీతగీసిన పదాలకు, <u>సమానార్థక</u> పదాలు రాయండి.** **2 × 1 = 2**

1. <u>భూమి</u> మీద ఎవరూ శాశ్వతంగా ఉండరు.

జ. ..........................................................................................................

2. ప్రాచీన <u>కోవెలలు</u> శిల్పసంపదకు కేంద్రాలు.

జ. ..........................................................................................................

(ఇ) **కింది వాక్యాలను <u>వ్యతిరేకార్థమిచ్చే</u> వాక్యాలుగా మార్చిరాయండి.** **2 × 1 = 2**

1. ఆ నది వేగంగా ప్రవహించడం వల్ల, చెట్లన్ని కొట్టుకు పోయాయి.

జ. ..........................................................................................................

2. కళాదృష్టిలాగే, శాస్త్ర దృష్టికూడా మానవుడికి ఉపయోగపడుతుంది.

జ. ..........................................................................................................

(ఈ) **కింది వాక్యాలలో ఉన్న <u>ప్రకృతి – వికృతి</u> పదాలను గుర్తించి రాయండి.** **2 × 1 = 2**

1. నేడు బంగారం ధర పెరిగింది. కాబట్టి భృంగారం అవసరం మేరకు కొనాలి.

జ. ..........................................................................................................

2. లలిత కళలు హృదయంకు ఆనందాన్నిస్తాయి. అందులో కవితలు వింటే ఎద ఉప్పొంగి పోతుంది.

జ. ..........................................................................................................

(ఉ) **కింది పదాలకు <u>వ్యతిరేక పదాలు రాసి,</u> వాటిని ఉపయోగిస్తూ సొంత వాక్యాలు రాయండి.** **2 × 1 = 2**

1. అధర్మం × ................................

2. కీర్తి × ................................

(బి) భాషాంశాలు **10 మార్కులు**

(అ) **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి.** **2 × 1 = 2**

1. రానిదని = ……………………… + ……………………… =

2. మహేంద్రుడు = ……………………… + ……………………… =

(ఆ) **కింది పదాలకు విగ్రహ వాక్యాలు రాసి, సమాసం పేర్లు రాయండి.** **2 × 1 = 2**

1. తల్లిదండ్రులు = ……………………………… , ………………………………

2. నాలుగు వేదాలు = ……………………………… , ………………………………

(ఇ) **కింది వాక్యాలలో గీతగీసిన వాటికి విభక్తుల పేర్లు రాయండి.** **2 × 1 = 2**

1. భారతదేశాన్ని గూర్చి భక్తి తో పాడాలి.

జ. ………………………………………………………………………………………………

2. బాధ వలన దుఃఖం వస్తుంది.

జ. ………………………………………………………………………………………………

(ఈ) **కింది వాక్యాలలో గీత గీసిన పదాలకు భాషాభాగాల పేర్లను రాయండి.** **2 × 1 = 2**

1. చెట్లపై నుంచి అందమైన సీతాకోక చిలుకలు లేచాయి.

జ. ………………………………………………………………………………………………

2. అతడు క్రికెట్ బాగా ఆడగలడు.

జ. ………………………………………………………………………………………………

(ఉ) **కింది వాక్యాలను ఒకే వాక్యంగా మార్చి రాయండి.** **2 × 1 = 2**

1. ధర్మరాజు అన్నదానం చేశాడు.
ధర్మరాజు వస్త్రదానం చేశాడు.

జ. ………………………………………………………………………………………………

2. జాషువ గారు 'గబ్బిలము' అనే కావ్యాన్ని రాశారు.
జాషువ గారు 'నేతాజీ' అనే కావ్యాన్ని రాశారు.

జ. ………………………………………………………………………………………………